# సత్యవాక్యం

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**MAY - 2017**

సంవత్సర చందా రూ. 50/-

## టి.వి. ద్వారా క్రీస్తు సంఘముల సువార్త పరిచర్యలు

### సత్యవాణి

| | | |
|---|---|---|
| ఆదివారం సాయంత్రం | : | 6.00 గంటలకు శుభవార్త |
| బుధవారం సాయంత్రం | : | 6.30 గంటలకు రక్షణ |
| గురువారం మధ్యాహ్నం | : | 2.30 గంటలకు రక్షణ |
| ప్రతిరోజు ఉదయం | : | 7.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రతిరోజు మధ్యాహ్నం | : | 3.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రసంగీకులు | : | జాషువా గూటం<br>రిక్కీ గూటం<br>రోనీ గూటం |

**Youtube లో satyavanichurchofchrist.com**

పై కార్యక్రమములను చూడండి

మీ బంధుమిత్రులను కూడా ప్రోత్సహించండి.

ఉచిత బైబిలు కోర్సు కొరకు మాకు ఈరోజే వ్రాయండి


**SATYA VANI**

**P.O.BOX. 80, KAKINADA**

**PIN : 533004. Ph : 0884 - 2363722**

**98489 98547, www.satyavanicoc.com**

# సత్యవాక్కు

THE WORD OF TRUTH

P.O. Box - 80, Kakinada, A.P. 533 001.

Ph : 0884-2363722 Cell : 98489 98547

Editor

**JOSHUA GOOTAM**

Pleading for Restoration of First Century Christianity

సంపుటి - 38 | మే- 2017 | సంచిక -10


## నేడు అవుసరమై యున్న బోధ

### ( Teaching needed for Today )

"దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవుని ఎరుగకుండినందున, సువార్త ప్రకటన యను వెర్రి తనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్ప మాయెను" అని అపొ.పౌలు 1 కొరింథి 1:21లో వ్రాసెను. పరిశుద్ధాత్మావేశము కలిగినవారు చేసిన బోధను మనము పరిశీలించిన యెడల ఈనాడు అవుసరమైయున్న బోధయెట్టిదో బహుశ తెలిసి కొనగలము.

యేసు సూక్ష్మముగను, సులభముగను, తేలికగా అర్థమగు రీతిగను బోధించెను. ఆయన బోధను అర్థము చేసికొనుట ఎవరికి కష్టము కాదు. నేటి బోధకులవలె సామాన్య ప్రజల అర్థము చేసికొనలేని పెద్దపెద్ద మాటలను ఆయన ఉపయోగించ లేదు. మనమాయన అడుగు జాడలలో నడుచుకొనునట్లు ఆయన మనకొక మాదిరి యుంచిపోయెనని అపొ.పేతురు చెప్పెను. ఆయన బోధించిన విధానములో కూడ ఆయన మనకు మాదిరి యుంచి పోయెను.

యేసు ఆనాటి అబద్ధ బోధకుల నెదుర్కొనెను. ఆయన చెప్పవలసిన మాటలను సూటిగ చెప్పెను. సత్యమును బోధించుటకు ఆయన సంశయించలేదు. వారు

వేషధారులని, అంధులైన మార్గదర్శకులని, అవివేకులని, సర్పములని, సర్ప సంతానమని ఆయన చెప్పెను. మనుష్యులు కల్పించు పద్ధతులు దైవోప దేశములని బోధించువారు దేవునికి చేయు ఆరాధన వ్యర్థమని ఆయన వారికి బోధించెను. యేసు ఈనాడు గనుక భూమిమీద ఉంటే, కొంతమంది స్వనీతిపరులైన బోధకులు ఆయన బోధను బట్టి బాధపడుదురు.

యేసు పాపమును ఖండించుటకు భయపడలేదు. అదొక శారీరక రోగమని ఆయన సాకులు చెప్పలేదు. ఆయన వ్యభిచారమును ఒక పాప క్రియగా మాత్రమేగాక దాని తలంపును ఖండించెను: "వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతోచెప్పునదేమనగా–ఒక స్త్రీని మోహపు చూపుతోచూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును" అని ఆయన బోధించెను (మత్తయి 5: 27, 28). ఈనాడు ప్రబలియున్న సులభ విడాకుల పద్ధతిని యేసు ఖండించెను. "వ్యభిచార నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడు; విడనాడబడిన దానిని పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడు". మరియు "సృష్ట్యాది నుండి దేవుడు వారిని పురుషునిగాను స్త్రీనిగాని కలుగజేసెను. ఈ హేతువు చేత పురుషుడు తన తల్లిదండ్రులను విడిచిపెట్టి తన భార్యను హత్తుకొనును; వారిద్దరు ఏకశరీరమై యుందురు, గనుక వారిక ఇద్దరుగా నుండక యేక శరీరముగా నుందురు. కాబట్టి దేవుడు జత పరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదు" అని ఆయన బోధించెను (మత్తయి 19:9; మార్కు 10:6–9). ఈ అంశముపై యేసు బోధించిన రీతిగ నేడు బోధించుట ఎంతైనా అవసరమున్నది.

యేసుక్రీస్తు మోషే ధర్మశాస్త్ర కాలమందు జన్మించి జీవించెను గనుక దాని ననుసరించెను. అయితే పెద్దల పారంపర్యాచారములు దేవుని ఆజ్ఞలకు ఆటంకము కలుగజేయునప్పుడు వాటిని ఖండించుటకు ఆయన వెనుదీయలేదు. "ఆసమయమున యెరూషలేము నుండి శాస్త్రులును, పరిసయ్యులును యేసునొద్దకు వచ్చి నీ శిష్యులు చేతులు కడుగకొనకుండ భోజనముచేయుచున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించు చున్నారని అడిగిరి.

అందుకాయన మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు?... మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమే దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు. వేషధారులారా, ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరుచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు అని యెషయా మిమ్మునుగూర్చి ప్రవచించిన మాట సరియే అని వారితో చెప్పెను'' (మత్తయి 15:1-9).

యేసు ఆనాడున్న అబద్ధ బోధలను ఎత్తిచూపించుటయే గాక వాటిని బోధించుచున్న తెగలను కూడ ఎత్తిచూపించెను. పరిసయ్యులు, సద్దూకయ్యులు అనువారితో బహిరంగ వాగ్వాదములు జరిపించి వారి నోళ్ళు ఆయన మూయించెను. గనుక ఎవడును ఆయనకు మారుమాట చెప్పలేకపోయెను. మరియు ఆ దినము నుండి ఎవడును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు (మత్తయి 22:46). ఈనాడు కూడ క్రైస్తవ లోకములో అనేక అబద్ధబోధలు, బోధకులు ఉన్నారు. యేసుక్రీస్తు వలె వారి బోధలను, వారి తెగలను సత్యవాక్యమును బట్టి నిజక్రైస్తవులు ఎత్తి చూపించవలసి యున్నది.

"అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొర్రెల చర్మము వేసికొని మీయొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్ళు. వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు" అని యేసుక్రీస్తు బోధించెను (మత్తయి 7:15).

అపొస్తులుడైన పౌలు కూడ సత్యమును బోధించుటకును, అసత్యమును ఎత్తి చూపించుటకును భయపడిన బోధకుడు కాదు. ఒక మనుష్యుని ప్రేమించి అతడు చేయు బోధను నిర్లక్ష్యము చేయుమని అతడు ఎన్నడు చెప్పలేదు. సరిగదా, "మేము ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు

శాపగ్రస్తుడవును గాక” యని అతడు బోధించెను (గలతీ 1:8,9).

గలతీయులో యున్న సహోదరులు సత్యమును విడిచి భిన్నమైన బోధ తట్టు తిరిగిపోగా, “ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను?” అని అతడు వారిని హెచ్చరించెను (గలతీ 3:1). అపొస్తులుడైన పేతురు ఒకసారి అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక పౌలు అతనిని ముఖాముఖిగా ఎదిరించుటకు భయపడలేదు (గలతీ 2:11). సత్యము నుండి మతశాఖల వైపు మరలుచున్న వారిని, సత్యమును బోధించుచున్నా మనియే అసత్యమునకు చేయూత నిచ్చువారిని నిజక్రైస్తవులు అపొ.పౌలు వలె హెచ్చరించి సత్యమార్గమున వారిని పున:ప్రవేశింపజేయవలెను. “సహోదరులారా, ఒకడు ఏ తప్పిదము లోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో యని తన విషయమై తాను చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచి దారికి తీసికొని రావలెను” అని గలతీ 6:1లో అపొ.పౌలు మనలను హెచ్చరించుచున్నాడు.

గనుక నేడు అవసరమైన బోధ యెట్టిది? అది యేసుక్రీస్తును అనుకరించి యున్నట్టిది. పాపిని ప్రేమించి, పాపమును ద్వేషించునట్టిది. అన్ని వేళలయందు సత్యమును ప్రకటించు నట్టిది. అందుకే “నిన్ను గూర్చియు నీబోధను గూర్చియు జాగ్రత్త కలిగి యుండుము, వీటిలో నిలకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీ నీబోధ వినువారిని రక్షించుకొందువు” అని పరిశుద్ధాత్ముడు హెచ్చరించి యున్నాడు (1తిమోతి 4:16).

మిత్రుడా, నీవు చేయు బోధ సత్యవాక్యమునకు భిన్నముగా యున్న యెడల అది నిన్ను నాశనమునకు నడిపించును సుమా. ఒకవేళ మానవ కల్పిత సిద్ధాంతములకు కట్టుబడి యున్నావేమో. అయితే అది వ్యర్ధమని యేసుప్రభు చెప్పుచున్నారు.

నీవు సత్యవాక్యమును జాగ్రత్తగా వినుము లేక చదువుము, క్రీస్తునందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు నొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. క్రీస్తు సంఘములో క్రీస్తుచే చేర్చబడి సత్యవాక్యమును సరిగా ఉపదేశించుము. క్రీస్తు కొరకు పాటుపడుము.

# సంఘములో పురుషుల నాయకత్వము
## ( Male Leadership in the church)

పరిచయము :

నేటి కాలములో బైబిలు యొక్క ప్రాథమికసూత్రములను వక్కాణించుట చాలాప్రాముఖ్యము. క్రీస్తు సంఘములు క్రీస్తుకు చెందినట్టివి గనుక (రోమా 16:16), ఆయన ఆజ్ఞానుసారముగా అవి నడుచుకొనుట ముఖ్యము (కొలస్స 3:17). సువార్త యుగములో జీవించుచున్నవారందరు మోషేను, ప్రవక్తలను గాక యేసుక్రీస్తు యొక్క మాటలనుబట్టి నడుచుకొన బాధ్యులై యున్నారు (మత్తయి 17:1-5; యోహాను 12:48). యేసుక్రీస్తు చట్టప్రదాతయై యున్నారు. నేటిప్రజలు ఆధ్యాత్మిక నడిపింపుకొరకు దానినే సంప్రదించాలి మరియు దేవుని వాక్యముకు బదులు మానవ పారంపర్యాచారములనను సరించుటను యేసుక్రీస్తు ఖండించారు (మత్తయి 15:9). అట్లే అపొ.పౌలు కూడ దేవుని చిత్తానికి బదులు మానవ కల్పితములను, కాని సువార్తలను చాటించుటను ఖండించాడు (గలతీ 1:6-9; కొలస్స 2:23). గనుక క్రైస్తవ్యములో మనము క్రొత్తనిబంధనను మాత్రమే అనుసరించాలి.

గృహములోను, సంఘములోను స్త్రీ పురుషుల పాత్రలు ప్రాంతీయ సంస్కృతిపై గాక సృష్టి ఆరంభమునుండియే నిర్వచింపబడినవి. ఏవిధమైన సంస్కృతి లేక మునుపే దేవుడు దానిని అమలు పరచెను (1తిమోతి 2:13-14; 1కొరింథీ 11:8-9). క్రొత్తనిబంధన బోధించుప్రకారము క్రీస్తుసంఘములు సంఘనాయకత్వమును స్థానిక సంఘములలో అమలుపరచ బాధ్యులై యున్నారు. అందువలన క్రీస్తు సంఘములలో దేవుని అనుమతి లేనందున స్త్రీలకు సంఘనాయకత్వపు పాత్ర ఇయ్యలేదు. అందుకే పురుషులు తమకప్పగింపబడిన నాయకత్వాన్ని సమర్థవంతముగా నిర్వర్తించాలి (1తిమోతి 2:8).

బైబిలు అధికారమును గౌరవిస్తూ, దేవుని సంతోషపరచు

ప్రతివాడు దైవానుమతినిబట్టి నడుచుకొనును. అనగా స్థానిక సంఘము భక్తిగల పురుషులచే నడిపించ బడును. దానిలో స్త్రీలు నాయకత్వము వహించరు. దేవుని రక్షణ సంకల్పమును మనం ఎట్లు మార్చలేవెూ అట్లే సంఘనాయకత్వ విషయములో ఆయన సంకల్పమును మార్చలేము. ఈ రెండింటిలోను ఆత్మీయ అక్రమము వలన తీవ్ర ఫలితములనెదుర్కొనవలసి వచ్చును.

**పురుషుల నాయకత్వము క్షీణించుట :**

ఆధునిక ప్రపంచ సాంఘిక భావములు స్త్రీ పురుషులకు దేవుడిచ్చిన పాత్రలపై ఇప్పటికే ప్రభావము చూపుచున్నవి. జ్ఞానవిషయములలోను, ఆత్మీయ విషయములలోను స్త్రీలు, పురుషుల కంటే ఏమాత్రము తక్కువైన వారుకాదు. సరిగదా ఆత్మీయముగా స్త్రీ పురుషుల యొక్క సమానత్వము బైబిలు బోధయైయున్నది (గలతీ 3:27,28). పనిచేయు స్థానములలో స్త్రీ పురుషుల యొక్క సమానత్వము పాటించబడుచుయుండును, అది మంచిదే. అయితే గృహములలోను; సంఘములోను కూడ స్త్రీ పురుషులకు దేవుడు వివిధపాత్రలను కేటాయించారు. నమ్మకమైన క్రైస్తవులు ఈ దైవిక హెచ్చరికల నుండి మరలించబడరాదు. ఇంచుమించు ఆరువేల సంవత్సరములమట్టుకు స్త్రీలు పురుషులకు లోబడియున్నారంటే, దానిని దేవుడే లేఖనాలలో ఆదేశించారని మనం గ్రహించవలెను. మరియు గత రెండువేల సంవత్సరములలోను స్త్రీలు సంఘములోను, గృహములోను కూడ పురుషులకు లోబడి యుండవలెనని దేవుడు క్రొత్తనిబంధనలో ఇమిడ్చి యున్నారు. రాజకీయముగా ఎంత యదార్థముగాయున్నా స్త్రీ పురుషులకు దేవుడు నిర్దేశించిన పాత్రలలో నేటికీ ఏమీతేడా లేదనడానికి, నేటికిని స్త్రీ యే శిశువుకు జన్మనిచ్చునట్టిదియైయున్నది. 1తిమో 2:15లో అపో.పౌలు దీనిని ఉదహరించాడు. దేవునిని ఆయన వాక్యమును గౌరవించని వారికి గృహములోను, సంఘములోను స్త్రీ యొక్క పాత్రను గూర్చిన గందరగోళము ఉండును.

ఆత్మావేశలేఖనములు స్త్రీ లోబడి యుండవలెననుటకు కారణములనిచ్చు

చున్నవి. 1) మొదట ఆదామును, తరువాత హవ్వయు నిర్మింపబడిరి (1తిమో 2:13). 2) పురుషుడు కాదు స్త్రీ యే సాతానువలన మోసగించ బడెను (1తిమో 2:14). 3) స్త్రీ పురుషుని నుండి కలిగెను (1 కొరింధీ 11:8). 4) మరియు స్త్రీ పురుషుని కొరకే గాని, పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు (1 కొరింధీ 11:2). అయినను ఒక స్త్రీ యొక్క విలువ, రక్షణ పురుషునితో ముడివడిలేదు (గలతీ 3:28). ఆయా భౌతిక లింగ భేదములను, జాతిభేదములను, రాజకీయ ఆర్థిక భేదములను సువార్త కనుమరుగు చేయదు. తమచుట్టు యున్న సమాజము యొక్క అలవాట్లు క్రైస్తవులకు మార్గదర్శి కాజాలవు (రోమా 12:2). గృహములోను సంఘము లోను కూడ స్త్రీ పురుషుల యొక్క ప్రవర్తన విషయంలో అధికారం అంతా దేవుని చేతిలోనే యున్నది. స్త్రీ పురుషుల యొక్క వివిధపాత్రలను నిర్దేశించు ఏకైక అధిపతి పరలోక మందున్న తండ్రియైన దేవుడే.

**ఆదియందు**

యేసుక్రీస్తు నిర్మించిన సంఘములో పురుషుని నాయకత్వము ఆదిలో ఏదెనువనములో ఆరంభ మాయెను. అవును సంఘము స్థాపించ బడక 4000 సం॥కు ముందే ఆది ఆరంభమాయెను. సర్వశక్తుడైన దేవుడు పురుషుని నాయకత్వమును అప్పుడే స్థాపించెను. ఈ పురుషుని నాయకత్వమును పితరుల కాలము లోను, యూదుల యుగములోను, ఇప్పుడు క్రైస్తవ యుగములోను కూడ కొనసాగుచున్నది. ఇప్పుడు మనము ముఖ్యముగా సంఘములో పురుషుని నాయకత్వమును గూర్చి తెలిసికొను చున్నాము.

ఏదెను వనములో పాపము ఆరంభమైన తరువాత పరిశుద్ధాత్మా వేశము వలన మోషే ఇట్లు వ్రాసాడు. "ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను, వేదనతో పిల్లలు కందువు; నీభర్త యెడల నీకు వాంఛ కలుగును, అతడు నిన్ను ఏలునని చెప్పెను" (ఆది.కా.3:16). గనుక స్త్రీలు పురుషులకు లోబడియుండుట సంస్కృతికి సాంప్రదాయముకు చెందినది కాదు అది వాటికి ముందు

నుండే ఆదినుండియే యున్నది. అట్లే పురుషులకు స్త్రీలు లోబడి యుండవలెనను దానిని సువార్త యేమీ మార్పుచేయలేదు. వేదనతో పిల్లలను కనుట, చెమటోడ్చి పనిచేయుట, భౌతిక మరణము మొ॥నవి అంతము వరకు యుండును. అట్లే స్త్రీ పురుషునికి లోబడి యుండుట కూడ కొనసాగును.

సంఘములో పురుషుని నాయకత్వమును ఏదెను వనములో పురుషుని నాయకత్వముతో అపొ.పౌలు కలిపాడు. అతడిట్లు చెప్పాడు : "స్త్రీలు మౌనముగా యుండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా యుండవలసినదే గాని ఉపదేశించుటకైనను పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? మరియు ఆదాము మోసపరచ బడలేదు గాని స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను" (1 తిమో 2: 11-14). అట్లే కొరింథులోని సంఘమునకు వ్రాయుచు అతడు ఇంచుమించు అదే సంగతిని బోధించెను. ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు స్త్రీకి శిరస్సు పురుషుడనియు క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెను... మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు నిర్మించబడలేదు" (1కొరింధీ 11:3,9). దేవుడు పురుషునికి కేటాయించిన పాత్రను స్త్రీ వహించుట, స్త్రీకి కేటాయించిన పాత్రను పురుషుడు నిర్వర్తించుట ఏమాత్రము యుక్తము కాదు. గనుక క్రైస్తవస్త్రీలు బహిరంగ సభలలో పురుషులకు బోధించుటకు వారికి సెలవులేదు. స్త్రీలు అట్లు బోధించుటకు పురుషులు అనుమతించుటకు వారికి సెలవు లేదు.

**స్త్రీల యొక్క పాత్రవలన పురుషుని పాత్ర నిర్వచింపబడును :**

స్త్రీల యొక్క పాత్ర పురుషుని పాత్రను నిర్వచించును. ఇంకొక మాటలో సంఘములో యేదిస్త్రీల పాత్ర కాదో అది పురుషుని పాత్రయై యున్నది. ఉదాహరణకు ఆత్మీయ విషయాల్లో పురుషులకు స్త్రీలు బహిరంగముగా బోధించుట నిషేధించ బడినది. "స్త్రీలు మౌనముగా యుండి సంపూర్ణవిధేయతతో నేర్చుకొనవలెను.

స్త్రీ మౌనముగా యుండవలసినదే గాని ఉపదేశించుటకైనను పురుషుని మీద అధికారము చేయుటకైనను సెలవియ్యను" (1తిమో 2:11,12). "స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను; వారులోబడి యుండవలసినదేగాని మాటాలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల ఇంట తమ భర్తల నడుగవలెను. సంఘములో స్త్రీ మాటాలాడుట అవమానము'' (1కొరింథి 14:34,35). గనుక బహిరంగముగా దేవుని వాక్యమును బోధించు బాధ్యతను పురుషులు కలిగి యున్నారు. అయినను అకుల పిస్కిల్ల అను దంపతులు వ్యక్తిగతముగా ఒక స్త్రీ ఒక పురుషునికి బోధించవచ్చు అను మాదిరి మనకు చూపించు చున్నారు (అపొ.కా. 18:24-26). క్రైస్తవ స్త్రీలు అవిశ్వాసులైన తమ భర్తలకు తప్పక బోధింపవలెను (1పేతురు 3:1). గాని మంచిమాదిరి వారు నెలకొల్పవలెను. అంతేకాకుండా సంఘముతో కలిసి పాటలు పాడునప్పుడు స్త్రీలు బోధింతురు (ఎఫెసీ 5:19; కొలస్స 3:16). అట్లు గాక వేరేవిధముగా బహిరంగముగా స్త్రీలు పురుషులకు బోధించుట నిషేధించబడినది.

**సంఘములో పురుషుల పాత్రను క్రొత్త నిబంధన నిర్వచించు చున్నది :**

ప్రభువు సంఘములో పురుషుల పాత్రను దేవుడే ముందుగా నిర్ణయించెను. క్రైస్తవ పురుషులచే అది మార్పుచేయబడరాదు, నిర్లక్ష్యము చేయబడరాదు. సంఘనాయకత్వమును గూర్చి (అనగా పెద్దలు, పరిచారకులు, ఉపదేశకులు, బోధకులు గూర్చి) మనము చర్చించకముందు, స్త్రీలకు బదులు దేవుడు పురుషులను సంఘములో నాయకులుగా యుండుటకు ఎంచుకొని యున్నారని గ్రహించవలెను.

సంఘములో నాయకత్వ స్థానము పురుషులకును, సహాయ స్థానమును స్త్రీలకును కేటాయించబడినవి. అయినను ప్రతి పురుషుడు పెద్దకాజాలడు (1తిమో 3:1-7), పరిచారకుడు కాజాలడు (1తిమో 3:8-13), బోధకుడు కాజాలడు (1 కొరింధి 12:18). అయితే పురుషులు

నవహాజముగా సంఘమును నడిపించుటకును, బోధించుటకును ఆజ్ఞను పొందియున్నారు. ఈ విధుల నుండి స్త్రీ బహిష్కరించబడినది.

సంఘములో పురుషులు ప్రార్థించవలెనన్నప్పుడు స్త్రీలకు ఆ బాధ్యత అప్పగింప బడలేదని గ్రాహ్యమగుచున్నది. కావున ప్రతి స్థలమందును పురుషులు కోపమును సంశయమును లేనివారై పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను" (1తిమో 2:8). ఇక్కడ పురుషులు అన్నప్పుడు మగవారు, స్త్రీలు కానివారు అని యర్థము.

**ముగింపు :**

క్రొత్త నిబంధన బోధను ఎవడును మార్చజాలడు (గలతీ 1:6-9; ప్రక 22:18,19). అయితే స్త్రీలకు, పురుషులకు సంఘములోను, గృహములోను దేవుడిచ్చిన పాత్రలను ప్రతిఒక్కరు గౌరవించవలెను, పాటించవలెను. అనేకమంది పురుషులు బోధించుటకు, ఉపదేశించుటకు వెనుకంజవేయుదురు. అది విచారము. మరల గృహసంబంధ విషయాల్లో అనేకమంది పురుషులు దేవుడిచ్చిన తమ బాధ్యతలను నెరవేర్చరు అది విచారము. ఒక గృహములో స్త్రీలు, పురుషులు కూడ కలిసి తమ దైవిక పాత్రలను పోషిస్తే అదే మంచిది. అట్లే సంఘములో కూడ స్త్రీ పురుషులకు దేవుడిచ్చిన పాత్రలను వారు పోషిస్తే ఎంతో మంచిది.

సంఘములోను గృహములోను కూడ పురుషుల పాత్రను స్త్రీలు నిర్వహించుచున్నప్పుడు అది పురుషుల పొరబాటే. అయినను స్త్రీలు నిందా రహితులు కారు. మొదటిగా పురుషులు దేవుడిచ్చిన నాయకత్వాన్ని స్వీకరించాలి. రెండవదిగా స్త్రీలు పురుషపాత్రను వహించకుండా పురుషులు వారిని నివారించాలి. ఆదిలో దేవుడు స్త్రీ పురుషుల కిచ్చిన వివిధపాత్రలు నేటికిని అట్లేయున్నవి. దేవుని సంకల్పము వలన సంఘము కూడి వచ్చినప్పుడు నాయకత్వపు బాధ్యతలను పురుషునికే అప్పగించబడినవి. వాటిలో ఎన్నడు మార్పులేదు.

**-లూయిస్ రష్మోం**

# మీ వలలు వేయుడి

## ( Let Down Your Nets )

పేతురు యొక్క దోనెలో ఉండి యేసు జనసమూహములకు బోధించారు. ఆయన బోధించుట చాలించిన తరువాత నీవు దోనెను లోతునకు నడిపించి చేపలు పట్టుటకు మీ వలలు వేయుడని సీమోనుతో చెప్పగా, సీమోను ఏలినవాడా రాత్రి అంతయు మేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు. అయినను నీమాటచొప్పున వలలు వేతుమని ఆయనతో చెప్పెను" (లూకా 5:4,5). వారాలాగున చేసి విస్తారమైన చేపలతో రెండుదోనెలు మునుగునట్లు నింపిరి.

బోధించేటప్పుడు మనం మన వలలు వేయాలని ఒక విధముగా మనతో ప్రభువు చెప్పుచున్నారు. మనం మన స్వంత గృహములలో, మనబిడ్డలతో, బైబిలు తరగతులలో దీనిని ప్రారంభించాలి. దేవుడు ఇశ్రాయేలీయులకిట్లు చెప్పారు : "కాబట్టి మీరు ఈ నామాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొని వాటిని మీ చేతులమీద సూచనలుగా కట్టుకొనవలెను. అవి మీ కన్నుల నడుమ బాసికములుగా ఉండవలెను. నీవు నీ యింట కూర్చుండు నప్పుడు త్రోవను నడుచునప్పుడు పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి, నీయింటి ద్వారబంధముల మీదను, నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను. ఆలాగు చేసినయెడల యెహోవా మీ పితరులకిచ్చెదనని ప్రమాణము చేసిన దేశమున మీ దినములును మీ సంతతివారి దినములును భూమికి పైగా ఆకాశము నిలుచునంతకాలము విస్తరించును" (ద్వితీ 11:18-21).

క్రైస్తవ తండ్రులు పౌలు యొక్క సలహాను పాటించవలెను. "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను, బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4)

క్రీస్తునను సరించు వారు సర్వజనాంగములను శిష్యులుగా చేయాలి (మత్తయి 28:18-20; 16:15,16; లూకా 24:45-48). రాత్రంతయు మేము కష్టపడితిమి గాని మాకేమి దొరకలేదనే సాకు చెప్పడానికి మనం వెదుకుచు ఉండవచ్చును. అయితే నిజమైన విత్తనము విత్తగా విస్తారమైన పంట కోతుము. "నేను నాటితిని, అపొల్లో నీరుపోసెను, వృద్ధి కలుగ జేసినవాడు దేవుడే" యని పౌలు చెప్పుచున్నాడు (1కొరింథీ 3:6-8). ఆదిమసంఘము దీనిని గుర్తించినది. ఘోరహింసలు పొందుచున్నను, చెదరిపోయిన వారు వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:4).

మన బిడ్డలకు బోధించుచు యుందాము, యితరులకు బోధించుటకు తరుణముల కొరకు వెదుకుదాం. నీ వలలు వేయుము విస్తారమైన చేపలు పట్టుకొనగల్గున్నట్లు ప్రభువుకు ప్రార్థించుము.

-గేరీ హేంప్టన్

# అజాజేలు

## ( Azazel)

అజాజేలును గూర్చి బైబిలులో చెప్పబడినది. అయినను బైబిలులో అది అత్యంత ప్రాధాన్యమైనది. యిది వింతగా కనబడును గాని, అజాజేలు ఒక మేకయైయున్నది. ఈ మేకకు అజాజేలు అని పేరుపెట్టబడి అయినా యుండాలి, లేదా అది దాని గమ్యాన్ని సూచించు మాటయైయుండాలి (లేవీ. కా. 16వ అధ్యాయం).

విడిచి పెట్టబడే మేకయని దాన్ని గూర్చి మనం ఎరుగుదుము. ప్రాయశ్చిత్త దినమున దాని ప్రాముఖ్యత మనకు కనబడును. ఆ దినమందు ఇశ్రాయేలీయులు పాప పరిహార్థబలిగా రెండు మేకలను తీసికొని వచ్చి ప్రత్యక్షగుడారపు ద్వారము వద్ద యెహోవా సన్నిధిని వాటిని ఉంచవలెను. అప్పుడు అహరోను యెహోవా పేరట ఒక చీటిని, విడిచిపెట్టే మేక (అజాజేలు) పేరట ఒక

చీటిని ఆ రెండు మేకల మీద రెండుచీట్లు వేయవలెను. ఏ మేక మీద అజాజేలు అను చీటిపడునో దానివలన ప్రాయశ్చిత్తము కల్గునట్లు దానిని అరణ్యములో విడిచిపెట్టుటకై యెహోవాసన్నిధిని దానిని ప్రాణము తోనే ఉంచవలెను (లేవీ.కా. 16:7-11). విడిచిపెట్టే మేకను వదలిన వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్ళతో దేహము కడుగుకొని తరువాత పాళెములోనికి రావలెను (లేవీ.కా. 16:26).

ఈ అజాజేలు మేక యొక్క ప్రాముఖ్యతను వెంటనే మనము గుర్తించగలము. దేవుడు మన పాపములను క్షమించినప్పుడు వాటిని పూర్తిగా ఎట్లు నిర్మూలించునో దేవుడు దీని ద్వారా మనకు తెలియజేయ చున్నారు. ఈ సందర్భములో కీర్తన 103:11,12 ను మనం జ్ఞాపకముంచు కోవాలి. "భూమి కంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయన యందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూర పరచియున్నాడు.

దేవుడు పగబట్టువాడని తలంచ కూడదు. మనం పగబడతాము గనుక బహుశ అట్లు తలస్తాము. దేవుడు మన పాపములు క్షమించునప్పుడు అది అంతటితో సమాప్తము. "తన స్వాస్థ్యములో శేషించిన వారి దోషమును పరిహరించి వారు చేసిన అతిక్రమ విషయములో వారిని క్షమించు దేవుడవైన నీతో సముడైన దేవుడున్నాడా ? ఆయన కనికరము చూపుట యందు సంతోషించువాడు గనుక నిరంతరము కోపముంచడు. ఆయన మరల మనయందు జాలిపడును, మన దోషములను అణిచి వేయును, వారి పాపము లన్నిటిని సముద్రపు అగాధములో పడవేతువు" (మీకా 7:18-19).

నా జీవితంలో పోగుపడిపోయిన పాపములను గూర్చి నేను చింతించునప్పుడు ఈ లేఖన భాగములను తలంచుకొనుచు నా జీవితంలో ముందుకు కొనసాగుదును.

- జేక్ కార్టర్

# దేవునితో నడిచిన హనోకు

## ( Enoch, who walked with God )

తమ శరీరాలతో పరలోకమునకు ఎక్కిపోయిన ముగ్గురు వ్యక్తులు గురించి బైబిలులో నమోదు చేయబడింది. వారు మన పితరుడైన హనోకు, ప్రవక్తయైన ఎలీషా మన ప్రభువైన యేసుక్రీస్తు. ఆదాము నుండి ఏడవవాడైన హనోకును గురించి హెబ్రీ గ్రంథకర్త ఇలా వ్రాస్తున్నాడు, "విశ్వాసమును బట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను; అతడు కొనిపోబడక మునుపు దేవునికి ఇష్టుడైయుండెనని సాక్ష్యము పొందెను" (హెబ్రీ 11:5). వారి జననము గురించి అనేకమంది బిడ్డలను కలిగి ఉండడం గురించి, ఈ భూమి పై దీర్ఘాయుష్షు కలిగి ఉండుటను గూర్చి తప్ప మొదటి పితరులను గురించి ఎక్కువగా చెప్పబడలేదు.

**దేవుని సంతోషపెట్టెను :**

దేవునిని సంతోషపెట్టే జీవితాన్ని హనోకు ఎంపిక చేసుకున్నాడు. "హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను (ఆది.కా. 5:24). 365 సం॥ల సుదీర్ఘమైన హనోకు నడక "అతడు దేవునితో నడిచెను" అను చిన్న పదంలోకి కుదించబడింది. "సమ్మతింపకుండ ఇద్దరు కూడి నడుతురా?" (ఆమోసు 3:3). ఆదాము అవిధేయుడు కాకపూర్వము "చల్లపూటను" దేవుడు వారియొద్దకు వస్తూఉండేవారు. తాను ప్రేమించిన తన పిల్లలతో మంచి సహవాసం కలిగి ఉండాలని దేవునికి ఇష్టం. మంచి సహవాసం లేకుండా హనోకు దేవునితో నడిచిఉండేవాడుకాడు. హెబేలు చేసినట్లు హనోకు కూడ తనకున్న దానిలో శ్రేష్టమైనది దేవునికి ఇచ్చాడు. గనుక హనోకు జీవితం దేవునికి సంతోషకరంగా ఉంది. ఏనోషు కాలము నుండి మానవులు దేవునికి ప్రార్థన చేయుట ప్రారంభమైంది (ఆది.కా. 4:26). హనోకు అలా

ప్రార్థించిన వారిలో ఒకడు. ప్రార్థన లేకుండా అతడు దేవునితో నడిచి ఉండేవాడు కాడు. హనోకు ప్రార్థనా పరుడు.

ఆ తరమంతా దుర్మార్గముగా నున్నప్పుడు అతడు సుదీర్ఘమైన 300 సం॥లు దేవునితో నడిచాడు. మొదటి ప్రవక్తయైన హనోకు ఈలాగున ప్రవచించాడు. "ఇదిగో అందరికిని తీర్పు తీర్చుటకును వారిలో భక్తిహీనులందరు భక్తిహీనముగా చేసిన వారి భక్తి హీన క్రియలన్నిటిని గూర్చియు, భక్తిహీనులైన పాపులు తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నిటిని గూర్చియు వారిని ఒప్పించుటకును, ప్రభువు తన వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెను" (యూదా : 14, 15).

**దేవునికి విధేయుడై జీవించెను :**

హనోకు జీవితం ఈలోకంలో త్వరితంగానే ముగిసింది. అతడు కొనిపోబడెను గనుక అతడు లేకపోయెను. దేవునితో నుండుటకు అతడు మరొక లోకమునకు కొనిపోబడెను. అతడు మరణము చూడలేదు. దేవుని చట్టమునకు అవిధేయులు అవుటవల్ల ఆత్మీయ, శారీరక మరణాలు సంభవిస్తాయి. అవిధేయత పాపము. పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23).

హనోకు పాపరహిత, నిందా రహిత జీవితం జీవించాడు గనుక మరణమునకు అతనిపై అధికారము లేదు. అతని జీవితం దేవునికి అంగీకారంగా ఉంది గనుక దేవుడతనిని మరొక లోకమునకు కొనిపోయారు. "మన్నయినది వెనుకటి వలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును" (ప్రసంగి 12:7) అని జ్ఞానియైన సొలొమోను చెప్పి యున్నాడు. భూమిలో గల ఖనిజము లన్నిటితో మానవుని శరీరం తయారు చేయబడింది. "నేల నుండి నీవు తీయబడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోయెదవు"

(ఆది.కా. 3:19) అని దేవుడు మానవుని శపించారు. మానవుని భౌతిక శరీరము మంటిలోకి తిరిగి వెళ్లిపోతుంది గాని అతని ఆత్మ నిత్యము ఉంటుంది. నీతిమంతుల ఆత్మలు దేవుని యొద్ద నిత్యము ఉంటాయి. అవినీతిమంతుల ఆత్మలు నిత్యాగ్నికి గురిఅవుతాయి.

పరదైసు - పాతాళము :

నీతిమంతుల ఆత్మలు (పరదైసు) అను స్థలములో తీర్పు కొరకు కనిపెడుతూ ఉండును. నీతి మంతుల ఆత్మలు వేచి ఉండుస్థలం పరదైసు. శిలువ పై నున్న దొంగతో యేసుప్రభువు "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు అని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను" (లూకా 23:24) అన్నారు.

మరణం తరువాత లాజరు అబ్రహాము రొమ్మును ఆనుకొని కనబడ్డాడు, ధనవంతుని ఆత్మ పాతాళములో బాధపడుతూ ఉంది (లూకా 16:22,23). అవినీతిమంతుల ఆత్మలు తీర్పుదినము కొరకు పాతాళములో వేచిఉన్నవి (యూదా 1:5,6).

1థెస్స 4:16,17లోను 1 కొరింథి 15:52,53లోను అపొ.పౌలు తీర్పు సింహాసనం గురించిన దృశ్యాన్ని వివరించాడు. ఈ రెండు వివరణలు మనకు ఏమి తెల్పుతున్నవంటే ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును. క్రీస్తునందుండి మృతులైన వారు మొదటలేతురు (1థెస్స4:16, 17). "క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు". "ఆ మీదట సజీవులమై నిలిచి యుండుమనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము". "మనము మంటి నుండి పుట్టిన వాని పోలికను ధరించిన (ఆదాము) ప్రకారము పరలోకసంబంధి పోలికయు

ధరింతుము. ఇదిగో మీకొక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పుపొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది, మర్త్యమైన యీ శరీరము అక్షయతను ధరించు కొనవలసి యున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించు కొనును (1కొరింథి 15:49-53).

ఎవరైతే క్రీస్తుప్రభువు కొరకు జీవిస్తారో వారు క్రీస్తు ప్రభువులో మరణిస్తారు. క్రీస్తుప్రభువు కొరకు జీవించిన వారు ఆయన పోలికలోకి తమ్మును తాము మార్చుకొనుచున్నారు. "మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొుక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింప జేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడు చున్నాము (2 కొరింథి 3:18; రోమా 12:2; గలతీ 4:19).

మనము మొదటి ఆదామును పోలి సృజింపబడ్డాము, క్రైస్తవులమైన మనము రెండవ ఆదాములోనికి ఆయన అడుగుజాడలలో నడుచుట ద్వారా మార్చబడుచున్నాము (1పేతురు 2:21). హానోకు దేవునితో నడిచెను అతడు ఈలోకములోనుండి మరియొక లోకములోనికి కొనిపోబడెను. "మృతులలో నుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించు చున్న తన ఆత్మ ద్వారా జీవింప జేయును (రోమా 8:11). హానోకు నడిచినట్లు మనము దేవునితో నడిచిన యెడల అట్టి పరలోక శరీరము తీర్పుదినాన మనము కూడ కలిగి ఉందుము

– కవితా గూటం

# గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంథము

## ( The Lamb's Book of Life )

యేసు యెరూషలేము వైపు తన చివరి ప్రయాణము కొరకు సిద్ధపడుచు, ఆయన మార్గము సిద్ధపరచునిమిత్తము ఆయన కంటేముందుగా డెబ్బదిమంది శిష్యులను పంపించెను. వారు ప్రతిఘటన నెదుర్కొందురని ప్రభువు ముందేవారిని హెచ్చరించారు. వారు తోడేళ్ల మధ్య గొర్రెపిల్లలుగా అగుపడుదురు. దయ్యములను వెళ్లగొట్టుటకును రోగములను బాగు చేయుటకును క్రీస్తునామమున వారికి గొప్ప అధికారము ఈయబడెను (లూకా 10).

యేసు యొక్క అనుచరులు తమ పరిచర్యలో గొప్ప సంతోషాన్ని అనుభవిస్తారు, అది వాస్తవము. ఆ డెబ్బది మంది శిష్యులు గొప్ప సంతోషముతో ప్రభువునొద్దకు తిరిగి వచ్చి, "ప్రభువా దయ్యములు కూడ నీనామము వలన మాకు లోబడుచున్నవని" చెప్పారు (లూకా 10:17). వారు గొప్ప పనులు చేసారని యేసుకు తెలుసు. అయితే అద్భుతములు చేయుటకంటే గొప్పదైన సంగతిని ప్రభువు వారికి తెలియ చేసారని యేసుకు తెలుసు. అయితే అద్భుతములు చేయుటకంటే గొప్పదైన సంగతిని ప్రభువు వారికి తెలియ జేసారు. "అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీపేరులు పరలోకమందు వ్రాయబడి యున్నవని సంతోషించుడి" యని ఆయన వారికి చెప్పారు (లూకా 10:20).

ఇక్కడ మనం నేర్చుకొనవలసిన సంగతియేమంటే, గొప్ప అద్భుతములు చేయుట కంటే శ్రేష్టమైన సంగతి ఒకటి యున్నది. అది నమ్మకమైన దేవుని ప్రతిబిడ్డకు ఇయ్యబడిన ఒక నిర్ధారణ. జీవగ్రంధములో అతని పేరును దేవుడు లిఖించియుంచారు. అతని పేరు పరలోకములో నమోదు చేయబడి యుంటాది. పరిశుద్ధపట్టణమైన పరలోకమును గూర్చివ్రాయుచు, "గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథములో వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు గాని నిషిద్ధమైనదేదైనను, అసహ్యమైన దానిని జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపరు" అని యోహాను వ్రాసాడు (ప్రకటన 21:27).

జీవ గ్రంథములో మన పేర్లు

వ్రాయబడుచున్నవంటే, దేవుడు మనందరినీ బాగుగా ఎరిగియున్నారని అర్థం. ఆయన మన పేరును బట్టి మనల్ని ఎరుగును. "నీపేరును బట్టి నిన్ను ఎరుగుదునని" దేవుడు మోషేతో చెప్పారు (నిర్గమ 33:17). తాను మంచిగొర్రెల కాపరినని తన సొంత గొర్రెలను పేరుపెట్టి పిలుతునని యేసు తన్నుగూర్చి చెప్పుకొన్నారు (యోహాను 10:3). ఫిలిప్పయిలో తన తోటిపని వారిని గూర్చి పౌలు చెబుతు "వారి పేరులు జీవగ్రంథమందు వ్రాయుబడి యున్నవని" చెప్పాడు (ఫిలిప్పీ 4:3). సార్దీసులోని సంఘమునకు వ్రాయుచు ప్రభువు "తమ వస్త్రములను అపవిత్ర పరచుకొనని కొందరు సార్దీస్‌లో నీ యొద్ద ఉన్నారు. వారు అర్హులుగనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతో కూడ సంచరించెదరు. జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవగ్రంథములో నుండి అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక నాతండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును'' అని చెప్పారు (ప్రకటన 3:3-5).

మన పేరును బట్టి దేవుడెరుగున నుటలో రక్షణ వ్యక్తిగతమే గాని సామూహికము కాదని తెలియుచున్నది. జీవగ్రంథములో జనాంగములు, దేశములు, సంఘములు, కుటుంబములు గాక ఆయా వ్యక్తుల పేర్లు మాత్రమే ఉంటాయి. అవును రక్షింపబడినవారు క్రీస్తు సంఘసభ్యులే. దానికి తిరుగులేదు. అయితే వ్యక్తిగత విశ్వాసమును బట్టియే ఒకడు రక్షింపబడును (1పేతురు 1:22). పరలోకములో ప్రవేశించువాడు తన కుటుంబ నామమును బట్టి గాని, సంఘ నామమును బట్టి గాని గాక, క్రీస్తుతో తనకు గల వ్యక్తిగత సంబంధమును బట్టియే ప్రవేశించును.

గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథములో ఖచ్చితమైన సమాచారము నమోదు చేయబడి యుండును. అందులో ఎవరిపేరు ఉండాలో దేవునికి బాగుగా తెలియును. "ప్రభువు తనవారిని ఎరుగును" (2 తిమోతి 2:19). జీవ గ్రంథములో తప్పులేమీఉండవు, ఉండ కూడని పేర్లు అందులో పొరబాటున కూడ ఉండవు. ఉండవలసిన పేర్లు తప్పకుండా

అందులో ఉంటాయి. మానవ జాతిలో రండే రెండు రకాల వారుంటారు. తిరిగి జన్మించినవారు, తిరిగి జన్మించనివారు. క్రీస్తుసంఘములో యున్నవారు, లోకములో యున్నవారు. పాపములు క్షమించ బడినవారు, పాపములో జీవించు చున్నవారు. జీవ గ్రంథములో తమపేరులున్నవారు, దానిలో వారి పేపులు లేనివారు.

క్రొత్తగా జన్మించిన వెంటనే పేర్లు దానిలో లిఖించబడ్తాయి. ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను తిరిగి జన్మించగా అతని పేరు జీవగ్రంథములో నమోదు చేయబడ్తాది (యోహాను 3:1-7, 1పేతురు 1:23, గలతీ 3:26). మన విశ్వాసాన్ని బట్టి మన పేరు జీవగ్రంథములో యున్నదో లేదో తెలిసికొనవచ్చును.

జీవగ్రంథము నుండి మన పేరు తీసివేయబడవచ్చునని కూడ తెలిసికొనుట ముఖ్యము. పాపమును జయించుటలో నమ్మకముగా యున్న వారి పేర్లు దానిలో నుండి కొట్టి వేయబడవు (ప్రకటన 3:5). అయితే ఒక భయంకర హెచ్చరిక ఈయబడి యున్నది. "ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండా చేయును" (ప్రకటన 22:19).

మరల యోహాను తాను చూచిన తీర్పు దృశ్యమును ఇట్లు వర్ణించాడు. "మరియు ధవళమైన మహాసింహాసనమును దానియందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని, భూమ్యాకాశములు ఆయన సముఖము నుండి పారిపోయెను. మరియు గొప్ప వారేమి, కొద్దివారేమి, మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను, మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథముల యందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి... ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడెను" (ప్రకటన 20:11-15).

నీ పేరు జీవ గ్రంథమందున్నదా?

-దేవిడ్ ఫార్

# సంక్షిప్త వార్తలు

2017 ఏప్రియల్ 10వ తేదీ ఉదయం సికింద్రాబాద్ యాప్రాల్‌లో సోదరులు లెమూయేల్ ఆచారియా గారి తల్లి శ్రీమతి ప్రమీలా ఆచారియా గారు ప్రభువు నందు నిద్రించిరి. యాప్రాల్‌లో యున్న స్థానిక సంఘము, కుటుంబసభ్యులు బంధుమిత్రులు కలిసి మరునాడు వై. సురేంద్ర గారి ఆధ్వర్యమున భూస్థాపన కార్యక్రమమును జరిపించిరి. మరియు 18వ తేదీ మంగళవారం యాప్రాల్‌లో జరిగిన స్మారక కూటమునకు అనేకులు హాజరై లెమూయేల్ గారి కుటుంబమునకు ఆదరణను గ్రహించిరి. జాషువా గూటం గారు సతీసమేతముగా హాజరై స్మారక కూటములో వాక్యపరిచర్యచేసిరి.

2017 ఏప్రియల్ 14వ తేదీ శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విశాఖపట్టణం జబ్బార్ గార్డెన్స్‌లో యున్న క్రీస్తు సంఘము బైబిలు క్లాసులు నిర్వహించిరి. జాషువా గూటం గారు సతీసమేతముగా హాజరై ఉదయం, మధ్యాహ్నం కూడ వాక్యపరిచర్యచేసిరి. సోదరులు పి.సామ్యేలు గారు కూడ వాక్యపరిచర్యలో పాల్గొని హానోకును గూర్చిన మంచిపాఠమును ఉపదేశించిరి. జబ్బారు గార్డెన్స్‌లో సోదరులు బి.ప్రవీణ్, నవీన్ సోదరులు నిర్విరామ కృషి సల్పుతు క్రీస్తుకొరకు ఆయన సంఘము కొరకు మంచి పరిచర్యచేయు చున్నారు. సత్ఫలితములు సాధించుచున్నారు.

2017 ఏప్రియల్ 17 నుండి 19వ తేదీ వరకు పెద్దాపురం మండలం గోరింట, పులిమేరు, చదలాడలో యున్న స్థానిక సంఘములు చదలాడలో పలు కార్యక్రమములు నిర్విహించిరి. 17వ తేదీ నాడు సండేస్కూల్ ర్యాలి జరుపగా అందు సోదరులు లాజరస్ గారు (సామర్లకోట) వాక్యపరిచర్య చేసిరి. 18వ తేదీన యూత్ మీటింగ్‌లో సోదరులు డి. సుధార్ గారు పాల్గొని వాక్యపరిచర్య చేసిరి. 19వ తేదీన జరిగిన కూటములో సోదరులు జాషువా గూటం గారు, కబితా గూటం గారు పాల్గొని గొప్ప వాక్యపరిచర్య చేసిరి. మరియు సోదరులు మల్లినీడి కృపానందం గారు కూడ సంఘసభ్యులను

ఉద్దేశించి క్రీస్తు సంఘము యొక్క ప్రాముఖ్యతను సవిస్తరముగా బోధించిరి. వచ్చిన వారందరికీ చదలాడ క్రీస్తు సంఘము మంచి భోజన సదుపాయము కల్పించిరి. మూడవ దినమున 6గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందగా అందులో ముగ్గురు యౌవనస్తులు మల్లినీడి ప్రేమ్‌కుమార్ గారి బిడ్డలే. ప్రేమ్‌కుమార్ గారు చక్కటి ప్రణాళికతో గోరింట, చదలాడ క్రీస్తుసంఘములను ప్రభువు పరిచర్యలో బలముగా నడుపుచున్నారు. తమ బిడ్డలను ప్రభువు మార్గములో నడిపించుటలో ప్రేమ్‌కుమార్ గారు, ఆయన సతీమణి జ్యోతి మంచి మాదిరి చూపినందుకు అభినందనీయులు.

రిక్కీగూటం గారు కుటుంబ సమేతముగా అమెరికాలో పర్యటించుచు పలు సభలలోను, స్థానిక సంఘములలోను వాక్యపరిచర్య చేయుచున్నారు. జూన్ ఆఖరు నాటికి స్వదేశమునకు తిరిగి చేరుకొందురు.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP/KD-02/2015-17

From :
**SATYAVAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004.